


అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 17 జూన్ 2026 పేజీలు : 04


# రాబోయే మూడేళ్లలో కనీవినీ ఎరుగని రీతిలో రాష్ట్ర అభివృద్ధి

## మంత్రులు సత్యకుమార్ యాదవ్, సవితమ్మ




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్య కుమార్ యాదవ్, మంత్రి సవితమ్మ



సభా వేదికపై మెగా చెక్కును పంపిణీ చేస్తున్న మంత్రులు, శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు అధికారులు

శ్రీ సత్యసాయి జిల్లా, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాబోయే మూడేళ్ళలో ఎవరు కనివిని ఎరుగని రీతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని జిల్లా మంత్రులు, ప్రజా ప్రతినిధులు ముక్తకంఠంతో ప్రజలకు భరోసా ఇచ్చారు. మంగళవారం పుట్టపర్తి లోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి విజయవంతంగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక సంబరాలుజరుపుకున్నారు . ఈ కార్యక్రమానికివైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బిసి సంక్షేమం శాఖ మంత్రి సవిత, హిందూపురం ఎంపీ బీకే పార్థసారధి, పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్, రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ నాయకులు పరిటాల శ్రీరామ్, మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్ రాజు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన

మిగతా 3లో...












# అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం

- బీటీపీ ప్రాజెక్ట్ ను జగన్మోహన్ రెడ్డి అడ్డుకున్నారు - ఇంటింటికి కుళాయి పథకానికి మున్సిపాలిటీలో వారంలో భూమి పూజ - రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు నరేంద్ర మోడీ సహకారం - సాగునీటి ప్రాజెక్ట్‌ల ఏర్పాటుకు క్యాలెండర్ విడుదల చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే - రాష్ట్రంలో రెండేళ్ల కూటమి ప్రభుత్వ విజయోత్సవ వేడుకలు ..ఎమ్మెల్యే అమిలినేని



రెండేళ్ల విజయోత్సవములో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, జూన్ 16 ప్రభాతవార్త

రాష్ట్రంలో రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం, దేశంలో 12 ఏళ్ల విశ్వాస్, వికాస్, జన్ కళ్యాణ్ విజయోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి కోసం ఎన్ డీఏ ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు పూర్తి సహకారం అందిస్తున్నారని, రాజధాని అమరావతిని తిరిగి 2024న పునఃప్రారంభించారని, రాష్ట్రం అభివృద్ధి కోసం కోసం 20 వేలకోట్లు కేంద్ర ప్రభుత్వం అందించగా రాష్ట్ర ప్రభుత్వం మరో 50 వేల కోట్లు సమకూర్చుకుని అభివృద్ధి సంక్షేమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రివర్యులు నారా లోకేష్ పనిచేస్తున్నారని అన్నారు..ఎన్డీఏ కూటమి నాయకులు జగన్ కు కనీసం ప్రతిపక్ష హోదా కూడా రాకుండా అద్భుత విజయం సాధించారని, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ అమరావతిలోని ప్రజావేదిక కూల్చి వేతతో అరాచక పాలన సాగించారని, ఐదేళ్లలో ఏకంగా 11 లక్షల కోట్లు అప్పులు చేసి సర్వనాశనం చేశారని, నూటికి 90 మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవనం చేస్తుంటే గడిచిన ఐదేళ్ల రైతులకు ఎలాంటి వ్యవసాయ పరికరాలు అందించకుండా, సాగునీటి ప్రాజెక్ట్ లను గాలికి వదిలేసి నిండా ముంచేసా దన్నారు. ఉమ్మడి జిల్లా నుంచి 14 స్థానాలు కూడా కూటమికి అందించి న ప్రజల కోసం మాల్యాల నుంచి హంద్రీ నీవా కాలువ వెడల్పు చేసి మరింత ఎక్కువ నీళ్ల అందిస్తున్నారని, అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా 4000 రూపాయలు వృద్ధాప్య, వితంతు పింఛన్, మహిళలకు ఉచిత బస్సు పథకం, రైతులకు పెట్టుబడి కోసం అన్నదాత సుఖీభవ, ఎంతమంది విద్యార్థులు ఉంటే అందరికి తల్లికి వందనం పథకం ఇస్తున్నామని, జగన్ రెండు సార్లు కళ్యాణదుర్గం వచ్చిన పుడు వారంలో, నెలలో బీటీపీకి భూములు ఇచ్చిన రైతులకు పరిహారం ఇస్తామని చెప్పి ఐదేళ్ల కాలం వెళ్ళ దీసాడని, అప్పుడు కూడా మీరే కాంట్రాక్టర్ కదా ఎందుకు పనులను చేయలేదని అడిగే రంగయ్య బీటీపీ పనులే, కాదు పక్కన ఉన్న పేరూరు ప్రాజెక్ట్ కూడా ఆపింది మీ జగన్మోహన్ రెడ్డి అన్నది

మిగతా 4లో...

# కదిరి కూటమిలో కుంపట్లు మొదలయ్యాయా?

- ఎమ్మెల్యే కందికుంట, బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి మధ్య సైలెంట్ వార్ నడుస్తుందా? - అంతు పట్టని కదిరి రాజకీయం

అనంతపురం, జూన్ 16, (ప్రభాతవార్త బ్యూరో)




శ్రీ సత్యసాయి జిల్లా కదిరి శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ సీనియర్ నేత. కదిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేశారు. ఎన్నికల్లో గెలిచినా ఓడినా పార్టీలోనే వ్యూహాత్మకంగా తనదైన శైలిలో పావులు వెతుకుతుంటాడు. ఇప్పటివరకు రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లయిన నేపథ్యంలో రాబోయే ఆరు నెలల్లో మంత్రివర్గ విస్తరణ జరిగితే తన సీనియార్టీని గుర్తిస్తే మంత్రి కావాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆశతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా కదిరిలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ , బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి మధ్య అంతర్గతంగా సైలెంట్ వార్ నడుస్తోందని , ఎందుకు ఏమిటి అన్నది తిరిగి రావటం లేదని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. అయితే బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి పలు విషయాలపై ఎమ్మెల్యే పేరు ప్రస్తావించకుండా కదిరి ప్రాంతంలో అవినీతిపై స్పందిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాత్రం బహిరంగంగా ఎక్కడ మాట్లాడకుండా మౌనంగా ఉన్నాడని, కొందరు కదిరి టౌన్ టిడిపి నాయకులు మాత్రం బహిరంగంగా బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి వైసీపీకి ఏజెంట్ గా ఉన్నాడని, కుటుంబ ప్రభుత్వం పై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. తాజా సంఘటనతో ఆధారంగా కదిరిలో కూటమిలో కుంపట్లు మొదలయ్యాయని రాజకీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తాజాగా సోమవారం అనంతపురంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కదిరి బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి డీఎస్సీ విషయంలో వైసీపీ నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని తీవ్రస్థాయిలో మండపడ్డారు. అదే సమయంలో విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం గా తనకు ప్రాణహాని ఉందని, కొందరు వ్యక్తులు ఫోన్ చేసి తనతో మాట్లాడిన వ్యవహారంపై కదిరి పోలీసులకు ఫిర్యాదు చేశారని, ఆ ఫిర్యాదు పై కదిరి పోలీసులు స్పందించకపోతే జిల్లా ఎస్పీని కలుస్తానని చెప్పడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గత మార్చి నుంచి కూటమిలో చిన్నపాటి వివాదాలు పట్టింపుకుపోవడంతో పెరుగుతూ వచ్చాయి. గతంలో కదిరి ఎమ్మెల్యేగా బిజెపి తరపున ఎమ్మెస్ పార్థసారధి ఉండేవారు. టిడిపి ,బిజెపి పొత్తులో భాగంగానే అప్పట్లో టిడిపి అండతో ఎమ్మెల్యే అయ్యారు. ఆ సమయంలో ఎమ్మెస్ పార్థసారధి కలిసి కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు జరిగినప్పుడు విష్ణువర్ధన్ రెడ్డి కూడా తేరే ఎక్కేవారు. అలా కదిరి తేరు లాగినప్పుడల్లా పార్థసారధి తో పాటు విష్ణువర్ధన్ రెడ్డి తేరే ఎక్కే వారిని చెబుతుంటారు.. అయితే గత మార్చిలో ప్రముఖ కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు జరిగినప్పుడు బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి తేరు ఎక్కకుండా పోలీసులు హౌస్ అరెస్టు చేశారని, దీని వెనుక ఎమ్మెల్యే ఉన్నాడని బిజెపి వర్గీయుల అనుమానం.. ఈ విషయంపై అప్పట్లో టిడిపి పెద్దలకు, బిజెపి పెద్దలకు విష్ణువర్ధన్ రెడ్డి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.. ఆ తర్వాత కాలక్రమమైన కదిరి పట్టణంలో జరుగుతున్న కొన్ని విషయాలపై బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి ప్రత్యక్షంగా పరోక్షంగా పావులు కలిగినట్లు తెలుస్తోంది. ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని కదిరి మున్సిపల్ కమిషనర్ పైన, కదిరి సబ్ రిజిస్టర్ ఆఫీస్ పైన రాష్ట్ర మంత్రి నారాయణ, ఇతర ఉన్నతాధికారులకు బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి ఫిర్యాదులు చేసినట్లు తెలియ వచ్చింది. అదే సమయంలో కదిరి లక్ష్మీ స్వామి ఆలయంలో టెంకాయల టెండర్ల వ్యవహారంలో అవినీతి జరిగిందని ఫిర్యాదు చేసి టెండర్లు నిలుపుదల వెనుక బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి ఉన్నట్లు తెలుస్తోంది.. ఇదిలా ఉండగా సోమవారం (15 వ తేదీ ) పలువురు బిజెపి జిల్లా నేతలతో అనంతపురంలో విలేకరుల సమావేశానికి బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి సన్నద్ధమయ్యారు. ఆ మేరకు వాట్సాప్ గ్రూపుల ద్వారా విలేకరులకు చేరవేశారు.. కూటమి ప్రభుత్వం రెండు ఏళ్ల ఉత్సవాలను ఘనంగా జరుగుతున్న నేపథ్యంలో కదిరి వివాదం పైన బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి ఏదైనా మాట్లాడతారని అనుకున్నారా ఏమోగానీ రాష్ట్ర మంత్రి ఒకరు విష్ణువర్ధన్ రెడ్డికి ఫోన్ చేసి వివాదాలు మాట్లాడవద్దని చెప్పడంతో డీఎస్సీ పై వైసీపీ చేస్తున్న ఆరోపణలపై తగు రీతిలో స్పందిస్తానని విష్ణువర్ధన్ రెడ్డి సమాధానం ఇచ్చి అమెరికా విలేకరులతో మాట్లాడినట్లు విశ్వసనీయ వర్గాల బోగట్టా. బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి పార్టీ తరఫున వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తూ పార్టీ అప్పగించిన పనులు చేస్తుంటారు. ఇన్నాళ్ల వన్ ప్లస్ వన్ గన్మెన్ల భద్రత ఉంది. తాజా పరిణామాలతో కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు ఆ గన్మెన్ల భద్రతను ఇంకా ఎక్కువగా పెంచినట్లు తెలియ వచ్చింది. తాజాగా కదిరిలో బిజెపి కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుంటూ విష్ణువర్ధన్‌రెడ్డి పలువురిని బిజెపిలోకి చేర్చుకొనే ప్రయత్నం చేస్తుండడం చర్చనీయాంశంగా మారింది. అయితే కదిరిలో టిడిపి బలంగా ఉందని కొందరు రాష్ట్రస్థాయి వైసిపి నాయకులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అనవసరంగా కదికిలో విష్ణువర్ధన్‌రెడ్డి లేనిపోనివి చేస్తున్నాడని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నాడిని ఎమ్మెల్యే కందికుంట మద్దతుదారులు చెబుతున్నారు. అయితే బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి వ్యవహారంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాత్రం మౌనంగా ఉంటూ ఎక్కడ బహిరంగంగా స్పందించకపోవడం కొసమెరుపుగా చెప్పొచ్చు.

## "నగరవనం" ఏర్పాటుతో ప్రజలకు
# ప్రకృతి అందాలు అందుబాటులోకి

- జీ రామ్ జీ పథకం ద్వారా కాటేజీలు, మౌలిక వసతుల కల్పన
- ప్రకృతి ఒడిలో కళ్యాణదుర్గానికి కొత్త ఆకర్షణగా నగరవనం



నగరవనాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే అటవీ,శాఖ అధికారులు

కళ్యాణదుర్గం, జూన్ 16 ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం పట్టణ ప్రజలకు ప్రకృతి అందాలను మరింత చేరువ చేస్తూ, విశ్రాంతి-వినోదాలకు కేంద్రంగా రూపుదిద్దుకున్న నగరవనాన్ని త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు వేగవంతం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుతో కలిసి నగరవనాన్ని సందర్శించిన ఆయన అక్కడ చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు. పట్టణ నడిబొడ్డున విస్తరించిన నగరవనం ప్రకృతి సౌందర్యం, ప్రశాంత వాతావరణం, పచ్చదనంతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. సందర్శన సందర్భంగా పక్షుల కేంద్రం, చిన్నారుల ఆటస్థలం, హిల్ వ్యూ పాయింట్, ఇప్పటికే ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించిన ఆయన, ఈ ప్రాంతాన్ని కుటుంబాలతో గడిపే ఉత్తమ విహార కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జీ రామ్ జీ పథకంతో మరిన్ని సదుపాయాలు వచ్చే నెల ప్రారంభం కానున్న జీ రామ్ జీ పథకం కింద నగరవనంలో రెండు కాటేజీల నిర్మాణంతో పాటు సందర్శకులకు అవసరమైన

మిగతా 3లో...




ప్రకృతి అందాలకు రూపు దిద్దుకుంటున్న నగరవనం

# ఇన్ని అడ్డంకుల నడుమ నీరు పారేదెలా..?!

- ❖ నింబగల్లు గ్రామంవద్ద శిథిలావస్థలో హెచ్ఎల్‌సీ రెగ్యులేటర్
- ❖ కట్టడాల రాళ్ళు ఊడిపోయి తుప్పుపట్టి ధ్వంసమైన షట్టర్లు
- ❖ జంబు, పిచ్చిమొక్కలు, రాళ్ళతో కనిపిస్తున్న హెచ్ఎల్‌సీ కాలువ
- ❖ ఇదివరకు కురిసిన భారీ వర్షాలకు కోతకు గురైన కాలువ గట్లు
- ❖ జూలైలో హెచ్ఎల్‌సీకు నీళ్ళు రానున్నా కదలికలేక అధికారులు
- ❖ నీటి కోసం పోట్లాడే నేతలకూ పట్టని హెచ్ఎల్‌సీ కాలువ దుస్థితి



నింబగల్లు గ్రామం 181వ కిలోమీటరువద్ద హెచ్ఎల్‌సీ రెగ్యులేటర కట్టడం రాళ్లు ఊడిపోయిన అధ్వాన్నంగా ఉన్న దృశ్యం



కాలువకు ఇరుప్రక్కలా లైనింగ్ లేక వంకను తలపిస్తున్న హెచ్ఎల్‌సీ ప్రధాన కాలువ

ఉరవకొండ, జూన్ 16 ప్రభాతవార్త

సకాలంలో వర్షాలు కురిసి కర్నాటకలోని తుంగభద్ర జలాశయంలో నీటి మట్టం ఆశాజనకంగా పెరిగితే జూలైలో జలాశయం నుండి హెచ్ఎల్‌సీకు నీటి విడుదల జరుగనుండగా కాలువ పొడవునా రెగ్యులేటర్లకు, కాలువకు కనీస మరమ్మతులు చేపట్టడంపై నీటి పారుదలశాఖ అధికారులు నేటికీ దృష్టి సారించక పోవడ ం

మిగతా 3లో...

# కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం వేగవంతం

- వైసీపీ పాలనంత విధ్వంసమే - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, జూన్ 16, ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమం మరియు పెట్టుబడుల ద్వారా ప్రజల్లో నమ్మకాన్ని పెంచిందని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం పుట్టపర్తిలో పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన విజయోత్సవ సభలో ఆమె మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చినట్లు తెలిపారు.

గడిచిన రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతోందని గత వైసీపీ పాలనంత విధ్వంసమేనన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టు, ఆమడగూరు మండలంలో రిలయన్స్ భారీ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలోని చెరువులు, రిజర్వాయర్లకు కృష్ణా జలాలు అందించి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యమన్నారు. ఇప్పటికే రూ.450 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు.

తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



స్టాళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె

# రైల్వే సిగ్నల్ వ్యవస్థ ట్యాంపరింగ్

- కాచిగూడ ఎక్స్‌ప్రెస్‌లో దోపిడి

గుత్తి, జూన్ 16 ప్రభాతవార్త

గుత్తి రైల్వే జీఆర్‌పి పరిధిలో గుత్తి - కల్లూరు రైలే స్టేషన్ల నడుమ తురకపల్లి రైల్వే హాల్టింగ్ స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని అగంతకులు తమ సాంకేతిక నైపుణ్యంతో రైల్వే సిగ్నల్ సిస్టంను ట్యాంపరింగ్ చేసి రైలు ఆగేలా చేసి దోపిడికి పాల్పడ్డారు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మైసూర్ నుండి కాచిగూడ వెళుతున్న ఎక్స్‌ప్రెస్ రైలు (12786)ను ఆధునిక పరిజ్ఞానంతో తురకపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో సోమవారం తెల్లవారుజామున ఆగేలా చేశారు. అనంతరం ముసుగు ధరించిన వ్యక్తులు ఎస్-2, ఎస్-4, ఎస్-6, ఎస్-7 నెంబర్ల కంపార్ట్‌మెంట్లలో యధేచ్ఛగా దోపిడీకి పాల్పడ్డారు. రైలులో ప్రయాణిస్తున్న రేణుక అనే మహిళా ప్రయాణికురాలి వద్ద 37 గ్రాముల విలువైన బంగారు ఆభరణం, అనంతపురంకు చెందిన యశోదమ్మ వద్ద 4.2 గ్రాముల విలువైన నల్లపూసల దండ, మైసూర్‌కు చెందిన వైష్ణవి వద్ద ఐఫోన్-15, మైసూర్ నుండి మహబూబ్‌నగర్ వెళుతున్న సుచిత్ర వద్ద ఐదు తులాల బంగారం ఆభరణాన్ని అపహరించారు. అదేవిధంగా అంబికా అనే ప్రయాణికురాలి వద్ద చోరికి విఫలయత్నం చేశారు. గతంలోనూ ఈ ప్రాంతంలో దోపిడీలు జరిగాయి. ఈ సంఘటనపై ఐఆర్‌పి సిఐ అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో గుత్తి రైల్వే జీఆర్‌పి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



తురకపల్లి రైల్వేస్టేషన్ (ఫైల్‌ఫోటో)

02ATP27.qxd:02ATP27.qxd 17/06/26 10:43 PM Page 1



## పశు కేంద్రీకృత కృత్రిమగర్భధారణ, సంతానోత్పత్తి పై అవగాహన సదస్సు



సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న అధికారులు

రాయదుర్గం జూన్ 16 ప్రభాతవార్త

పశుసంపద అభివృద్ధి, పశువుల సంతానోత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో రాయదుర్గం నియోజకవర్గంలోని రాయదుర్గం, గుమ్మగట్ట, డి హీరేహాల్, కణేకల్ మరియు బొమ్మనహాళ్ మండలాల పశుసంవర్ధక శాఖ సిబ్బందికి మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉరవకొండ ఉపసంచాలకులు డాక్టర్ ఉమా మహేశ్వరరెడ్డి గారు మాట్లాడుతూ గ్రామ పశుసంతానోత్పత్తి నమోదు పుస్తకాలను ఆవిష్కరించి పశువుల ఆరోగ్య సంరక్షణతో పాటు సంతానోత్పత్తి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా రైతులకు మెరుగైన ఆర్థిక ఫలితాలు అందుతాయని తెలిపారు. ఈసదస్సులో డాక్టర్ కిరణ్‌కుమార్ రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్ పశు కేంద్రిత సంతానోత్పత్తి నిర్వహణ విధానంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. పశువుల గర్భధారణ, సంతానోత్పత్తి, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన అంశాలను వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ అమరేషప్ప, డాక్టర్ వెంకట్ రెడ్డి, డాక్టర్ మృదుల,డాక్టర్ నవీన్, డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి, డాక్టర్ శిరీష తో పాటు పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు అలాగే నియోజకవర్గానికి చెందిన ఇతర పశువైద్య సిబ్బంది, పశుసంవర్ధక సహాయకులు, గోపాలమిత్రలు హాజరయ్యారు.

## విద్యుదాఘాతంతో పొలంలోనే మృతి చెందిన ఎద్దు

డి.హిరేహాళ్ జూన్ 16 ప్రభాతవార్త



పొలంలో కాడి కిందే మృతి చెందిన ఎద్దు

పత్తి పొలంలో దుక్కి దున్నతుండగ విద్యుత్తు మోటారుకు ఏర్పాటుచేసిన కేబుల్ వైర్ తగిలి విద్యుదాఘాతం కుగురై దుక్కిటెద్దు కాడి కింద మృతి చెందింది. మంగళవారం ఎంపీటీసీ మొండి మల్లికార్జున అందించిన వివరాల మేరకు డి.హిరేహాళ్ మండలం సోమలాపురం గ్రామానికి చెందిన రైతు గంగాధర తన పొలంలో సేద్యం చేస్తుండగా ఈ దుర్ఘటన సంభవించిందని తెలిపారు. తెగిన విద్యుత్ మోటార్ కేబుల్ వైరును ఎద్దు తొక్కడంతో ఈ ఘటన సంభవించిందని ఎద్దు మృతితో రైతుకు రూ.50వేలకు పైగ నష్టం వాటిల్లిందని చిన్న పొరపాటుకు రైతు పెద్ద మూల్యం చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన తన బాధను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధిత రైతు మాట్లాడుతూ పత్తి పంటలో కలపమొక్కలను శుభ్రం చేస్తుండగా పంటకు నిరందించే విద్యుత్తు మోటారు సమీపంలో వెళ్తుండగా తెగిన విద్యుత్ కేబుల్ వైరు తగిలి విద్యుత్ షాక్ కు గురై ఎద్దు చనిపోయిందని లబోదిబోమన్నారు. దుక్కిటెద్దును కొనుగోలు చేయాలంటే రూ. 50వేల నుండి రూ.60వేల వరకు వెచ్చించాల్సి వస్తుందని రైతు వాపోయారు.

## ఉరవకొండలో విరబూసిన బ్రమ్మాకమలాలు

- పూజలు నిర్వహించిన ఇంటి యజమానులు



విరబూసిన బ్రమ్మాకమలం



కురుబ వీరన్న ఇంట్లో విరబూసిన బ్రమ్మాకమలాల వద్ద ఇంటి యజమాని

ఉరవకొండ, జూన్ 16 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని పలు వార్డుల్లో మంగళవారం తెల్లవారుజామున బ్రమ్మా కమలాలు విరబూసాయి. 10వ వార్డు పాత స్టేట్ బ్యాంకు భవనంవద్దగల కురుబ వీరన్న ఇంట్లో ఏకంగా 7 బ్రమ్మా కమలాలు విరబూయగా అంబేద్కర్ నగర్‌లోని మీనుగ ఎల్లప్ప ఇంట్లో ఒక బ్రమ్మా కమలం విరబూసింది. బ్రమ్మకమలాలు విరమూసిన వెంటనే ఇంటి యజమానులు వాటికి పూజలు నిర్వహించారు. హిందూ పురాణాల ప్రకారం బ్రమ్మకమలాలపై బ్రమ్మదేవుడు కూర్చుని ఉంటాడని చెబుతారు. అరుదుగా ఏడాదికొకసారి విరబూసే బ్రమ్మకమాలాలు ఇదివరకు హిమాలయా పర్వతాల్లో అరుదుగా లభించిన మొక్క కాగా అది కాలక్రమేనా ప్రతి ఇంటి ఆవరణంలోనూ పెంచడం జరుగుతూ వస్తోంది. ఈ మొక్కపై ఆకులే పువ్వుగా రూపాంతరం చెందుతాయని వృక్ష శాస్త్రవేత్తలు చెబుతారు.

## క్రేన్ కారు డీ - మహిళకు గాయాలు

ఫోన్ చేసిన వెంటనే స్పందించిన 108



గాయాల పాలైన మహిళ శోభ

కనేకల్లో జూన్ 16 ప్రభాతవార్త

కణేకల్ఆలూరు సమీపంలో మంగళవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రహదారిపై ఆగి ఉన్న క్రేన్‌ను వేగంగా వస్తున్న కారు ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది అని అక్కడ ఉన్న స్థానికులు చెబుతున్నారు, ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న శోభ అనే మహిళ తీవ్రంగా గాయపడింది.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి అంబులెన్స్ కు సమాచారం అందించారు. అనంతరం గాయపడిన శోభను అంబులెన్స్‌లో అత్యవసర చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బాలుడి ప్రాణం తీసిన చిప్స్ ప్యాకెట్

గుత్తి, జూన్ 16 ప్రభాతవార్త



మృతి చెందిన బాలుడు

గుత్తి పట్టణంలోని కోట ప్రాంతంలో నివాసం ఉంటున్న ఓ కుటుంబానికి చెందిన బాలుడు చిప్స్ తినడానికి ప్రయత్నించి మరణించాడు. వివరాలు ఇలా ఉన్నాయి. అల్తాఫ్ సాదియా దంపతుల కుమారుడు ఫర్హాన్ చిప్స్ ప్యాకెట్ కొనుక్కున్నాడు. తినటానికి ప్రయత్నించగా అందులో ఉన్న ప్లాస్టిక్ బొమ్మ నోట్లో ఇరుక్కుపోయింది. దీంతో బాలుడికి ఊపిరి ఆడక పోవడంతో గమనించిన తల్లిదండ్రులు అతన్ని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే ఆ బాలుడు మరణించాడని వైద్యులు నిర్ధారించారు. ఈ సంఘటనతో కాలనీవాసులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు అర్బన్ సిఐ రామారావు ప్రభాతవార్తకు తెలిపారు.

## హిందూపురం డిఎస్పి పదోన్నతిపై బదిలీ

హిందూపురం టౌన్ జూన్ 16 ప్రభాతవార్త



డీఎస్పీ మహేష్

హిందూపురం డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న కె.వి మహేష్ కు ఇటీవల అదనపు ఎస్పీగా పదోన్నతి లభించింది దీంతో హిందూపురం డిఎస్పీగా నిర్వహిస్తున్న మహేష్ ను పదోన్నతి పై అనకాపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీగా బదిలీ చేస్తూ మంగళవారం రాష్ట్ర ప్రిన్సిపల్ కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు. 2024 నవంబర్ నెలలో హిందూపురం డిఎస్పీగా మహేష్ బాధ్యతలు స్వీకరించారు అప్పటినుండి హిందూపురం పట్టణం, డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో డిఎస్పి మహేష్ కీలకపాత్ర పోషించారు. మహేష్ బదిలీ ఉత్తర్వీలలో మరో ఇద్దరు అదనపు ఎస్పీలు చుక్కా శ్రీనివాస్ రావు, రామచంద్ర రావులను, బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులు వెలువడ్డాయి.

## ప్రభుత్వపాఠశాలలో పుస్తకాల పంపిణీ

రాయదుర్గం జూన్ 16 ప్రభాతవార్త



మాలికలకు పుస్తకాలు పంపిణీ చేసిన దృశ్యం

రాయదుర్గం మండలం మల్లాపురం గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రభుత్వం అందించిన ఉచిత పుస్తకాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కమలాక్షుడు, తెదేపా నాయకులు మాజీ సైనికుడు జోగప్ప పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్ అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ చదువుకోసం ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని పిల్లలు బాగా చదువుకొని గ్రామానికి ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు ఈ ఏడాది మొదటిసారిగా పదవ తరగతి పరీక్షలు రాస్తున్నందున అందులో ప్రథమ స్థానంలో మార్పులు తీసుకువచ్చిన బాలబాలికలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షుడు వన్నూరప్ప తెదేపా నాయకులు కుమార్ ఉపాధ్యాయులు ఆంజనేయులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నా భూమి నాకు ఇప్పించండి రైతు వినతి

నా భూమిపై వన్ బి అడంగల్ మార్చి బ్యాంకులో రుణం తీసుకున్నారు - రైతు రంగప్ప ఆవేదన

కనేకల్ జూన్ 16 ప్రభాతవార్త



తహాశీల్దారుకు ఫిర్యాదు చేస్తున్న రైతు

వారసత్వంగా సాగు చేసుకుంటున్న భూమిని కౌలుదార్లు తమ పేరును నమోదు చేసుకున్నారని, వెబ్ ల్యాండ్ లో వారి పేరు తొలగించుకుంటే ఆత్మహత్యే శరణ్యమని గంగప్ప ఆవేదన వ్యక్తం చేశాడు. భూమిని కౌలుకు తీసుకున్న వ్యక్తి నాటి వ్యవసాయ భూమిని తాను హులికిర సర్వే నం 596 3 లో 3.51 ఎకరాలు మొండి గంగప్ప అనే నేను సాగు చేసుకుంటున్నాను. 2012 లో కూలీ పనుల కోసం వలస వెళ్లాను. కణేకల్లు పట్టణానికి చెందిన నర్సింహారెడ్డి కుమార్తె సుధా అనే మహిళకు కౌలుకు భూమి ఇచ్చి వెళ్లి మళ్ళీ కొంతకాలని తిరిగొచ్చి కౌలు విడిపించి సొంతంగా వ్యవసాయ పనులు ఇప్పటి వరకు తానే నిర్వహించుంటున్నాను.కౌలు సమయంలో ఆమహిళ మోస పూరితంగా తన పేరిట వెబ్ ల్యాండ్ నమోదు చేయించుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో వాళ్ల నుంచి న్యాయం చేయాలని మంగళవారం తహాశీల్దార్ బ్రహ్మయ్యకు ఫిర్యాదు చేశారు. వెబ్ ల్యాండ్ లో హక్కు దారుగా ఉన్న తన పేరు నమోదుకు చర్యలు తీసుకోవాలని పిర్యాదు పత్రం అందించినట్లు రైతు మొండి గంగప్ప పత్రిక విలేకరుల ముందు వివరించాడు. కౌలు కు భూమి ఇస్తే ...ఆన్లైన్ లో కౌలు దారురాలే కాజేయడం ఆందోళనకు గురి చేస్తోందని ఆవేదన వ్యక్త పరిచాడు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలంటూ ఏఈవోకు వినతి



వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం, సిపిఐ నాయకులు

గుంతకల్లు, జూన్ 16 ప్రభాతవార్త

రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో ఏఈవో శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రామాంజనేయులు యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి రాముర్ాయల్ మాట్లాడుతూ సూపర్ హెలినో వలన వర్షపాతం తక్కువగా నమోదు కావడంతో రైతులు నష్టపోవడం జరిగిందన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించాలన్నారు. చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం సబ్సిడీతో ఎరువులు, పురుగుమందులు పంపిణీ చేయాలని డిమాండ్‌చేశారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, మండలవ్యాప్తంగా శీతలీకరణ గిడ్డంగులనునిర్మించాలని కోరారు. ప్రధానంగా నకిలీ విత్తనాలు, పురుగుమందులను అరికట్టాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవేంద్ర,మురళీకృష్ణ,సూర్యనారాయణ, నాగార్జున, నాగరాజు, కంబగిరిరాముడు, బాబీ,రామారావు, ముత్యాలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులను సత్కరించిన ఎస్ఐ

లేపాక్షి, జూన్ 16 ప్రభాతవార్త



త్రిబుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులను సత్కరిస్తున్న ఎస్ఐ నరేంద్ర

లేపాక్షి ఓరియంటల్ పాఠశాలలో 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన ఇద్దరు విద్యార్థులు ఇడుపులపాయ త్రిబుల్ ఐటీకి ఎంపికయ్యారు. ఓరియంటల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నితిన్, పవన్‌లు మంచి మార్కులు సాధించారు. దీంతో వారు ఇడుపులపాయ త్రిబుల్ ఐటీకి ఎంపికయ్యారు. విషయం తెలుసుకున్న లేపాక్షి ఎస్ఐ నరేంద్ర విద్యార్థులు నితిన్, పవన్‌లను లేపాక్షి పోలీస్‌స్టేషన్‌కు ఆహ్వానించి వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం ఎస్ఐ నరేంద్ర మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో 10వ తరగతిలో ఉన్నత మార్కులను సాధించడంతో పాటు త్రిబుల్ ఐటీలో సీట్లు సాధించడం హర్షదాయకమన్నారు. మిగిలిన విద్యార్థులు పవన్, నితిన్‌లను ఆదర్శంగా తీసుకుని విద్యను అభ్యసించాలన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్ఐ నరేంద్ర విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీ సారు.. కంబదూరు వైపు ఓసారి చూడరా..!

- గెలుపు తర్వాత కంబదూరు పర్యటనకు దూరమైన ఎంపీ
- రైల్వే లైన్ పూర్తయిన కంబదూరులో అందుబాటులోకి రాని రైలు సేవలు
- గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం, తాగునీటి సౌకర్యాలపై ఎంపీ దృష్టి పెట్టాలని కోరుతున్న ప్రజలు
- ఒక్కసారి పర్యటించి సమస్యలు తెలుసుకోవాలంటున్న మండల ప్రజలు




రైల్వే స్టేషన్ ముఖ చిత్రం, ఇన్ సెట్ లో మండల మ్యాప్

కంబదూరు జూన్ 16, ప్రభాతవార్త

అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా విజయం సాధించిన అంబికా లక్ష్మీనారాయణ ఎన్నికల సమయంలో కంబదూరు మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అయితే ఎంపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇప్పటి వరకు కంబదూరు మండలంలో అధికారికంగా పర్యటించకపోవడం స్థానిక ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండేళ్లు కావస్తున్నప్పటికీ, మండలంలో నిర్వహించిన ఏ ప్రధాన అభివృద్ధి కార్యక్రమంలోనూ ఎంపీ పాల్గొనలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పార్లమెంట్ వేదికగా ప్రస్తావించి పరిష్కార మార్గాలు చూపాల్సిన బాధ్యత ఎంపీపై ఉన్నప్పటికీ, కంబదూరు మండలం విషయంలో ఆ స్థాయి చొరవ కనిపించడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కంబదూరు మండలంలో 42 గ్రామాలు, 12 పంచాయతీలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీటి సౌకర్యాలు, మౌలిక వసతుల కొరతతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తమ సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్తే ఢిల్లీలో వినిపించి పరిష్కారానికి కృషి చేస్తారనే ఆశతో ప్రజలు ఎదురుచూస్తు న్నారు. మండల ప్రజల ప్రధానఆకాంక్షల్లో రైల్వే అభివృద్ధి కూడా ఒకటి.రూ.100 కోట్లకు పైగా వెచ్చించి కేంద్ర ప్రభుత్వం రాయదుర్గం నుంచి పావగడ వరకు రైల్వేలైన్ పనులు చేపట్టింది.కదిరిదేవరపల్లి రైల్వే స్టేషన్ నుంచి కంబదూరు వరకు రైల్వే లైన్ పనులు పూర్తయినప్పటికీ, కంబదూరులో రైలు సేవలు అందుబాటులోకి రాలేదని ప్రజలు పేర్కొంటున్నారు.అలాగే కంబదూరు రైల్వే స్టేషన్‌కు మరిన్ని సౌకర్యాలు కల్పించి, ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా గదుల నిర్మాణం, మౌలిక వసతుల విస్తరణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.రైల్వే స్టేషన్ అభివృద్ధి, గ్రామీణ మౌలిక వసతుల కల్పన, తాగునీటి సమస్యలు, రహదారుల అభివృద్ధి వంటి అంశాలపై ఎంపీకి నేరుగా వినతిపత్రాలు అందజేసి తమ సమస్యలను విన్నవించుకుందామన్న కంబదూరు మండలంలో ఆయన పర్యటన ఇప్పటికీ కలగానే మిగిలిపోయిందని మండల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంపీ స్పందించి కంబదూరుకు రైలు సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకుని పార్లమెంట్‌కు పంపిన తమ ప్రజాప్రతినిధి కనీసం ఒక్కసారైనా కంబదూరు మండలంలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించాలని కోరుతున్నారు.ఎన్నికల సమయంలో ప్రజల మధ్య విస్తృతంగా తిరిగిన నాయకులు, ఎన్నికల అనంతరం కూడా అదే స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజలు ఆశిస్తున్నారు.కంబదూరు మండలానికి సంబంధించిన సమస్యలను పార్లమెంట్ వేదికగా ప్రస్తావించి, అభివృద్ధికి నిధులు తీసుకురావాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## మలిరెడ్డిపల్లిలో "సర్" కార్యక్రమాన్ని తనిఖీ చేసిన తహాశీల్దార్

లేపాక్షి, జూన్ 16 ప్రభాతవార్త



సర్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న తహాశీల్దార్

లేపాక్షి మండల పరిధిలోని మలిరెడ్డి పల్లిలో నిర్వహిస్తున్న "సర్" కార్యక్రమాన్ని లేపాక్షి మండల తహాశీల్దార్ సౌజన్య లక్ష్మి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బిఎల్ఒలు నిర్వహిస్తున్న ఓటరు జాబితా తయారీని పరిశీలించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ తప్పులు లేని ఓటరు జాబితాను తయారు చేయాలన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఓటరు జాబితా నుండి తప్పిపోకూడదన్నారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారి వివరాలను సేకరించి ఏదో ఒకచోట మాత్రమే ఓటరుగా నమోదు చేయాలని బిఎల్ఒలకు సూచించారు. 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటరు జాబితాలో నమోదు చేయాలన్నారు. వలస వెళ్లిన కూలీల పేర్లను నమోదులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓటర్ల నుండి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా బిఎల్ఒలపై చర్యలు తప్పవని తహాశీల్దార్ పేర్కొన్నారు.

## అంగన్‌వాడి పిలుస్తోందిపై... గుత్తివారిపలిలో ర్యాలీ

గోరంట్ల, జూన్ 16 ప్రభాతవార్త



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఈ నెల 1 నుండి 20వ తేదీ వరకు అంగన్‌వాడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా గోరంట్ల మండలం బూదిలి సెక్టార్ గుత్తివారిపల్లి అంగన్‌వాడి కేంద్రంలో సూపర్‌వైజర్ మంజుల ఆధ్వర్యంలో అంగన్‌వాడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. 3 సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్‌వాడి కేంద్రంలో నమోదు చేయించాలన్నారు. ఆట పాటలతో కూడిన విద్యను అందిస్తామన్నారు. పిపి1, పిపి2 పుస్తకాలను పిల్లల తల్లిదండ్రులుకు చూపించి ఈ విధంగా నాణ్యమైన విద్యను అందిస్తామని, మెనూ ప్రకారం ప్రతి రోజూ పాలు, గుడ్డు, రుచికరమైన భోజనం అందిస్తామని, వాట్సాప్ గ్రూప్‌లను క్రియేట్ చేసి ప్రతి రోజు డిపార్ట్మెంట్ నుంచి వచ్చే పిపి 1, పిపి 2 వీడియోలను తల్లితండ్రులకు పంపడం జరుగుతుందన్నారు. ప్రతి రోజూ అంగన్‌వాడిలో పిల్లలకు ఇవే విషయాలను ఆట పాటల ద్వారా నేర్పడం జరుగుతుందన్నారు. అలాగే ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అంగన్‌వాడి కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్త, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక చేయూత

గుత్తి, జూన్ 16 ప్రభాతవార్త



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని గుత్తి ఆర్ఎస్‌లో అనారోగ్య కారణాలతో మృతి చెందిన తమ స్నేహితుని కుటుంబానికి బాల్య మిత్రులు ఆర్థికంగా చేయూత అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనుఅభ్యసించిన సుధాకర్ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. స్పందించిన తోటి మిత్రులు తమ వంతు సామాజిక బాధ్యతగా తోటి మిత్రులతో కలిసి 31 వేల రూపాయలు సేకరించారు. సేకరించిన మొత్తాన్ని మంగళవారం కుటుంబసభ్యులకు మిత్రులు అందజేశారు. కష్టాల్లో మిత్రుడి కుటుంబాన్ని ఆదుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## వివాహిక ఆత్మహాత్య

గుత్తి, జూన్ 16 ప్రభాతవార్త



వివాహిత ఆత్మహత్య చేసుకున్న దృశ్యం

గుత్తి మండలంలోని కరిడికొండ గ్రామానికి చెందిన మునగల ప్రవల్లిక (28) అనే వివాహిత మంగళవారం ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. తన భర్త మరొకరితో వివాహేతర సంబంధం కొనసాగిస్తూ ఆమెను రెండవ పెళ్లి చేసుకున్నాడని భర్తతో గొడవపడేదని సమాచారం. మనస్థాపానికి గురై ఆమె ఈ అఘాయిత్యానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. మృతురాలికి ఇద్దరు సంతానం ఉన్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉరవకొండలో సీపీఐ జిల్లాస్థాయి రాజకీయ సైద్ధాంతిక శిక్షణ శిబిరాలు

-ఈనెల 23, 24, 25 తేదీల్లో దేవాంగ కళ్యాణ మండపంలో నిర్వహణకు ఏర్పాట్లు

-హాజరు కానున్న 250 మంది ప్రతినిధులు, జాతీయ అంతర్జాతీయ అంశాలపై తరగతులు

-ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి, సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున



దేవాంగ కళ్యాణ మండపంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

ఉరవకొండ, జూన్ 16 ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లాస్థాయి రాజకీయ-సైద్ధాంతిక శిక్షణ శిబిరాలు ఉరవకొండ పట్టణంలోని దేవాంగ కళ్యాణ మండపంలో ఈనెల 23, 24, 25 తేదీల్లో మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి, సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి తెలిపారు. మంగళవారం వారు శిక్షణ శిబిరాల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి విలేఖరులతో మాట్లాడుతూ ఉరవకొండ ప్రాంతానికి రాజకీయ ఉద్యమాలు, శిక్షణశిబిరాల నిర్వహణలో ఎంతో చరిత్ర ఉందన్నారు. గతంలో అనేక పోరాటాలకు కేంద్ర బిందువుగా నిలిచిన ఈ ప్రాంతంలో మరోసారి జిల్లాస్థాయి రాజకీయ-సైద్ధాంతిక శిక్షణ శిబిరాలను నిర్వహించడం పార్టీకు గర్వకారణమన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయడం, సమకాలీన రాజకీయ పరిణామాలపై నాయకులు, కార్యకర్తలకు స్పష్టమైన అవగాహన కల్పించడం ఈ శిక్షణ శిబిరాల ముఖ్య ఉద్దేశమన్నారు. మూడు రోజుల పాటు జరిగే శిబిరాలకు దాదాపు 250 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. శిక్షణ తరగతుల్లో జాతీయ, అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులు, దేశ ఆర్థిక విధానాలు, కార్మిక-రైతాంగ సమస్యలు, సామాజిక మార్పులు, ప్రజాస్వామ్య పరిరక్షణ, పార్టీ నిర్మాణం, ఉద్యమాల నిర్వహణ తదితర కీలక అంశాలపై విస్తృత చర్చలు, బోధన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 23న ప్రారంభమయ్యే శిబిరాలకు పార్టీ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. 2వ రోజు రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు జి.వి.సత్యనారాయణమూర్తి,డి.జగదీష్ పాల్గొని వివిధ అంశాలపై శిక్షణ ఇస్తారన్నారు. 3వ రోజు పార్టీ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య హాజరై రాజకీయ పరిస్థితులు, పార్టీ భవిష్యత్తు కార్యచరణపై మార్గ నిర్దేశం చేస్తారన్నారు. రాజకీయ చైతన్యాన్ని పెంపొందించడంతోపాటు పార్టీ శ్రేణులను సిద్ధాంతపరంగా మరింత బలోపేతం చేయడంలో ఈ శిబిరాలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. శిక్షణ శిబిరాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ తాలుకా కార్యదర్శి చెన్నరాయుడు, సహాయ కార్యదర్శులు నాగేంద్ర, సుల్తాన్, సీనియర్ నాయకులు జి.మల్లికార్జున, గెన్నే మల్లేసి, బసవరాజు, ఖాజీంధర్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి సభకు బయలుదేరిన లేపాక్షి టిడిపి శ్రేణులు

లేపాక్షి, జూన్ 16 ప్రభాతవార్త



ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం పేరుతో కూటమి ప్రభుత్వం పుట్టపర్తిలో నిర్వహిస్తున్న జిల్లా మహాసభలకు లేపాక్షి మండల నాయకులు, కార్యకర్తలు, వెలుగు సిబ్బంది అధిక సంఖ్యలో మంగళవారం బయలుదేరి వెళ్లారు. ముందుగా ఏపీ టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప, టిడిపి మండలకన్వీనర్ అభిలాష్, టిడిపి జిల్లాఅధికారప్రతినిధి ఆనంద్‌కు మార్, టిడిపి శ్రేణులు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనను దిగ్విజయంగా కొనసాగించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ అభివృద్ధి చేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా దూసుకుపోతోందన్నారు. పుట్టపర్తికి తరలివెళ్లిన వారిలో టిడిపి నేతలు సూర్యప్రకాష్, మారుతిప్రసాద్, చంద్రశేఖర్‌గౌడ్, ఆవులరెడ్డి, వెంకటేష్, నాగరాజులతో పాటు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# చంద్రబాబు నాయుడు విశ్వసనీయత తోనే పారిశ్రామిక పెట్టుబడులు

## లోకల్ బాడీ ఎన్నికల్లో మన సత్తా చాటుదాం - రాష్ట్రం విధ్వంస పాలన నుంచి సుపరిపాలన వైపు

## జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు

కొత్తచెరువు జూన్ 16 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్ల విజయవంతమైన పాలన లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశ్వసనీయత తోనే రాష్ట్రంలో భారీగా పారిశ్రామిక పెట్టుబడులు వస్తున్నాయని జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు పేర్కొన్నారు మంగళవారం పుట్టపర్తి లోని పోలీస్ ఫరైడ్ గ్రౌండ్ నందు ఆంధ్ర ప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సం వత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లాలో సంబ రాలు సత్యసాయి జిల్లా ప్రతినిధులు నేతల ఆధ్వర్యంలో రెండేళ్ల సుపరి పాలన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మడకశిర ఎమ్మెల్యే సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎంపిఎస్ రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు పాలన దిగ్విజ యంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన సుపరిపాలన కొనసాగు తుందన్నారు రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అన్ని రంగాలు లో అభివృద్ధి చెందుతుం దన్నారు కూటమిపాలనలో 3వేలు రూపాయల పెన్షన్ 4వేలురూ పాయలు చేయడం జరిగింది రైతన్నలకు తోడుగా భరోసా కల్పిస్తూ పంట పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ పథకం రాష్ట్రంలో పేద విద్యార్థుల అభ్యున్నత కోసం విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తల్లికి వంద నం అందజేయడం జరుగుతుందన్నారు మహిళలకు స్త్రీ శక్తి పథకం , నిరుద్యోగులకు మెగా డీఎస్సీ నిర్వహించడం జరిగింది రాష్ట్రంలో కలల రాజ ధాని ప్రజా రాజధాని అమ రావతి దిగ్విజయంగా నిర్మించ బోతున్నామన్నారు రాష్ట్రానికి ప్రజ లకు జీవనాడి అయిన పోల వరం పూర్తి కావాలంటే చంద్ర బాబు నాయుడు పాలన మరికొ న్ని సంవత్సరాలు ఉండాలని మీ ఆశీస్సులు అందించాలన్నా రు విశాఖకు అమరావతికి లక్షల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయి ఐదు సంవత్సరాల జగన్ విధ్వంస పాలనకు స్వస్తి చెప్పి ప్రజా పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు చీకటి నిరంకుశ పాలన నుంచి సంక్షేమం అభివృద్ధి పాలన వైపు రాష్ట్రం కొనసాగుతుందన్నారు ఈ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారుతో నరేంద్ర మోడీ సహకారంతో అభివృద్ధి పాలన వైపు నడుస్తుంది అన్నారు రాష్ట్రంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పినట్లు మరో 15 సంవత్సరాలు కూటమిపాలనే ఈ రాష్ట్రంలో కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు ముఖ్యంగా పవన్ కళ్యాణ్ గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందన్నారు యువ నేత లోకేష్ నేతృత్వంలో ఐటి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు చేపట్టడం జరుగుతుందన్నారు త్వరలో జరగబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు అత్యధిక స్థానాల్లో గెలిచి రాష్ట్రంలోనే సత్యసాయి జిల్లాని ప్రథమ స్థానంలో నీలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికా రులు తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తలు నాయకులు పార్టీ శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

# వికలాంగుల కోసం ఉచిత కృత్రిమ చేతుల పంపిణీ కార్యక్రమం

## " ప్రాజెక్ట్ చేయూత " ప్రారంభం



వికలాంగులకు చేతులు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆనంద్ జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ లు

అనంతపురం వైద్యం జూన్ 16 ప్రభావతవార్త

భుజం కింది భాగంలో చేయి కోల్పోయిన వికలాంగులకు ఉచితంగా అత్యాధునిక ఎల్ఎన్4 ఫంక్షనల్ ప్రోస్థెటిక్ చేతులను అందించే మహత్తర మానవతా కార్యక్రమం "ప్రాజెక్ట్ చేయూత" ను నేడు జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, అనంతపురము జిల్లా శాఖ అధ్యక్షులు ఓ. ఆనంద్ అధికారికంగా ప్రారం భించారు.వికలాంగుల కోసం నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్ట్ పోస్టర్‌ను ఆవిష్కరించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భ ంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ జిల్లా రెవెన్యూ అధికారి ఎ. మలోలా, వికలాం గుల సంక్షేమ శాఖ ఏడి, డి.ఎం. హెచ్.ఓ. శ్రీమతి ఈ.బి. దేవి, రెడ్ క్రాస్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఓ.ఎస్.డి. డాక్టర్ జి. లక్ష్మణ ప్రసాద్, రోటరీ సెంట్రల్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి మేడా రామలక్ష్మి, రెడ్ క్రాస్ సభ్యు లు, రోటరీ మరియు ఇన్నర్ వీల్ ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొ న్నారు.రోటరీ జిల్లా 3150, ఎల్ఎన్4 హ్యాండ్ ప్రాజెక్ట్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ సంయుక్తంగా నిర్వహి స్తున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా చేయి లేదా పైభాగం అవయవాన్ని కోల్పోయిన ఆర్థికంగా వెనుకబడిన వ్యక్తులకు పూర్తిగా ఉచితంగా ప్రోస్థెటిక్ చేతులు అందించబ డనున్నాయి.ప్రాజెక్ట్ షెడ్యూల్ ప్రకారం ఉచిత కృత్రిమ చేతుల అమరిక శిబిరాలు గుంటూరు - 02 ఆగస్టు న, విజయనగరం - 16 ఆగస్టు న,అన ంతపురము - 30 ఆగస్టు 2026 న అందజేస్తామని తెలిపా రు.ఈ కార్యక్ర మానికి 4 సంవత్సరాలు పైబడిన వయస్సు కలిగి, చేయి లేదా పైభాగం అవయవాన్ని కోల్పోయి కనీసం 4 అంగుళాల మిగిలిన అవయవ భాగం కలిగిన వికలాంగులు అర్హులు అని తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ మాట్లాడు తూ, ప్రాజెక్ట్ చేయూత ద్వారా అందించే కృత్రిమ చేయి కేవలం ఒక అవయవ ప్రత్యామ్నాయం మాత్రమే కాకుండా, రోజువారీ కార్య కలాపాలను నిర్వహించేం దుకు అవసరమైన యాంత్రిక కదలికలను కూడా అందిస్తుందని తెలిపారు. రాయలసీమ ప్రాంతానికి సంబంధించిన శిబిరం అనంతపురములో నిర్వహి ంచబడటం వల్ల లబ్ధిదారులకు ప్రయాణ ఖర్చులు మరియు సమయం ఆదా అవుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని విని యోగించుకొని ప్రాజెక్ట్ హెల్ప్‌లైన్ నంబర్ ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ వినూత్న సేవా కార్యక్రమాన్ని చేపట్టిన రెడ్ క్రాస్ , రోటరీ సంస్థలను అభినందించారు.జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లా డుతూ, ఈ ప్రాజెక్ట్ లబ్ధిదారు లలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొం దించడంతో పాటు గౌరవప్ర దమైన జీవనాన్ని గడపడానికి తోడ్పడుతుందని తెలిపారు. గ్రామీణ స్థాయి వరకు ఈ సమా చారాన్ని విస్తృతంగా ప్రచా రం చేసి ప్రతి అర్హులైన వికలాంగుడికి చేరేలా అధికా రులు, నిర్వాహ కులు , మీడియా ప్రతినిధులు కృషి చేయాలని కోరారు .అర్హులైన లబ్ధిదారు లు మరిన్ని వివరాలు మరియు నమోదు కోసం ప్రాజెక్ట్ చేయూత హెల్ప్‌లైన్ నంబర్: 8866 306 969 ను సంప్రదించవలసిందిగా కోరారు.

# తాడిపత్రి నా ప్రాణం - పట్టణ అభివృద్ధి కోసం ఎక్కడికైనా వెళతా

## - యువత క్రమశిక్షణతో పాటు ఏఐ కూడా అలవర్చుకోవాలి

## - మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి



ఆర్టిఫిసిఎల్ ఇంటెలిజెన్స్ పోస్టర్‌ను చూపుతున్న జె.సి

తాడిపత్రి అర్బన్, జూన్ 16 ప్రభాతవార్త

తాడిపత్రి నా ప్రాణం..పట్టణ అభివృద్ధి కోసం ఎక్కడికైనా వెళతా యువత క్రమశిక్షణతో పాటు ఆర్టిఫిసిఎల్ ఇంటెలిజెన్స్ కూడా అలవర్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొ న్నారు. స్థానిక నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాడిపత్రి అభివృద్ధే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. యువత క్రమశిక్షణతో ముం దుకు సాగాలని, భవిష్యత్తులో కృత్రిమ మేధస్సుతో పోటీ పడాలం టే నైపుణ్యాలు, శిక్షణ తప్పనిసరన్నారు. యువత కేవలం డిగ్రీలు సంపాది ంచడం మాత్రమే కాకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చు కోవాలని సూచించారు. ప్రపంచం వేగంగా మారుతోందని, ఉద్యోగ అవకా శాల స్వరూపం కూడా మారిపోతోందన్నారు. ఏఐ ప్రభావం అన్ని రంగాలపై పెరుగుతోందని, దానికి అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను పెంపొ ందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల సాధికారతకు కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింత బలోపేతం కావాలనే ఉద్దేశంతో రేపటి నుంచి ప్రత్యేక శిక్షణా తరగతులు ప్రారంభి స్తున్నట్లు వెల్లడించారు.

మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం తో పాటు స్వయం ఉపాధి దిశగా వారిని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. తాడిపత్రిపై తనకున్న అనుబంధాన్ని మరోసారి వ్యక్తం చేసిన జె.సి ప్రభాకర్‌రెడ్డి "తాడిపత్రి నా ప్రాణం" అని వ్యాఖ్యానించారు. ఈ పట్టణం అభివృద్ధి కోసం అవసరమైతే ఎక్కడికైనా వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నా నని, ప్రజల సంక్షేమం కోసం ఎంత కష్టమైనా భరిస్తానని తెలిపారు. పట్టణ అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థను ఉదాహరణగా చూపారు. రాష్ట్రం లోని అనేక ప్రాంతాల్లో ఇటువంటి ప్రాజెక్టులు ఆశించిన స్థాయిలో ఫలితాలు ఇవ్వలేదని, పులివెందులలో కూడా అండర్ డ్రైనేజ్ వ్యవస్థ విఫలమైందని వ్యాఖ్యా నించారు. అయితే తాడిపత్రిలో మాత్రం ఈ వ్యవస్థ విజయవంతంగా అమలవుతోందని పేర్కొన్నారు. తాడిపత్రిని రాష్ట్రంలోనే ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని జె.సి స్పష్టం చేశారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో రాజకీయాలకు అతీతంగా ముందుకు సాగుతామని, ప్రజల సహకారంతో మరిన్ని ప్రాజెక్టులను తీసుకొ స్తామని తెలిపారు. విద్యార్థులకు అన్ని పాఠశాలల్లో మోటివేషన్ క్లాసెస్ ఏర్పాటు చేసి ప్రేరణ కలిగిస్తామన్నారు. తాడిపత్రిలో ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నారని వాటి నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకు ంటున్నట్లు ఆయన తెలియజేశారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి

## .. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



మాట్లాడుతున్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా, జూన్ 16, ప్రభాతవార్త ప్రతినిధి

ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్న రెండేళ్ల కాలంలో అనేక సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికత తోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తున్నట్లు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తి లో నిర్వహించిన ఏళ్ల నమ్మకం సభనందు ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రతి కార్యకర్త ఇబ్బందులు పడినట్లు తెలిపారు. రాక్షసుడు ముఖ్యమంత్రి స్థానంలో కూర్చుంటే కేవలం బటన్ నొక్కే కార్యక్రమంతో ప్రజలను మభ్యపెట్టి కులాలు, మతాలవారీగా రాష్ట్రాన్ని విభజించాలని చూసిన దుర్మార్గుడు జగన్ అన్నారు. జగన్ చేసిన అరాచకాలను ఎప్పటికీ మరవకూడదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సామాన్య ప్రజలు సైతం గొడ్డలి పార్టీ అంటే గుర్తుపట్టే స్థాయికి దిగజారిపోయిన పరిస్థితులు ఉన్నాయన్నారు. కూత వేటు దూరంలో ఉన్నటువంటి కదిరి నుంచి గొడ్డలి కొనుగోలు చేసి వాళ్ళ బాబాయ్ కూత ఆపేసిన పరిస్థితి నెలకొందన్నారు. ఆర్థికంగా ప్రపంచ దేశాలతో పోటీపడాలనే ఆలోచన విధానంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారన్నారు. భారతదేశ రాజకీయ చరిత్రలో కార్యకర్తల సంక్షేమానికి పాటుపడినది టిడిపినే అన్నారు. ఎడారి ప్రాంతంగా మారిన సత్యసాయి జిల్లాకు కృష్ణా జలాలు తీసుకురావడం అద్భుతమైన కళ అని, కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఎమ్మెల్యే కందికుంట పిలుపునిచ్చారు.

# అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**( మొదటి పేజీ తరువాయి )** ముందు తెలుసుకోవాల న్నారు..తెలుగుదేశం పార్టీ అంటేనే బలమైన, నమ్మకమైన కార్యకర్తలు ఉండటం నేను గెలిచి మీ మధ్య ఉండటం చాలా గొప్ప విషయమన్నారు.. ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేసిన ఘనత మీ వైసీపీ నాయకులదే అన్న విషయం కూడా తెలుసుకో రంగయ్య, ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారికి ఏ కష్టం వచ్చినా ఆదుకుంటా అన్నారు..మా నాయకులు, కార్యకర్తల జోలికి వస్తే ఎవర్ని కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారంలోగా కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో ప్రతి ఇంటికి కుళాయి వేసి తాగునీరు అందించే పథకానికి భూమిపూజ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఇంచార్జ్ ముప్పురి దేవరాజు, జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్, టీడీపీ నాయకులు చౌలం మల్లికార్జున, కరణం రామ్మోహన్ చౌదరి, కర్లకుంట రామాంజ నేయులు, గాజుల శ్రీరాములు, ఆవుల తిప్పేస్వామి, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ నీలాస్వామి, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్, వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్, సింగిల విండో అధ్యక్షుడు మల్లిపల్లి నారాయణ, అమిలినేని లక్ష్మీనారాయ ణ, డీకే రామాంజనేయులు, గొర్ల గోవిందరాజులు, పార్లమెంట్ కార్యదర్శి షామీర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాసులు రెడ్డి, కన్వీనర్ శివన్న, మాజీ జడ్పీటీసీలు కొల్లాపురప్ప, పద్మావతి, గురు ప్రసాద్, తలారి ఎర్రిస్వామి, కొండాపురం అనిల్ చౌదరి, శర్మాస్, మాజీ సర్పంచులు బొజ్జన్న, లాల్ కృష్ణ, కుమార్, దొనస్వామి, మహిళా నాయకురాళ్లు మహాలక్ష్మి, ప్రియదర్శిని, కోనంకి అమరబిందు, కల్పన, నిర్మల, మణి, టీడీపీ నాయకులు, కూటమి నాయకులతో కలసి పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# విత్తు నుంచి విక్రయం దాకా రైతుకు అండగా కూటమి ప్రభుత్వం

## : ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు.



వేరుశనగ విత్తనాలను పంపిణీ చేస్తున్న విప్ కాలవ

గుమ్మఘట్ట జూన్ 16 ప్రభాత వార్త

రైతు లాభదాయకమైన వ్యవసాయం చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆయనకు వ్యవసాయంలో రైతుల అవసరాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. గుమ్మగట్ట మండలం సిరిగేదొడ్డి గ్రామంలో మంగళవారం జరిగిన సబ్సిడీ విత్తన వేరుశనగ పంపిణీ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే కాలవ మాట్లాడారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో రైతులకు సహాయం పెరిగిందన్నారు. రైతులకు అనేక రూపాల్లో రాయితీలు, ఆర్థిక సహాయం సాంకేతిక సహకారం అందజేయడం జరుగుతోందన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతుకు ప్రతి అడుగులోనూ ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే కాకుండా, పండించిన పంటలకు మార్కెట్లో గిట్టుబాటు ధర లభించనప్పుడు కనీస మద్దతు ధరపై ప్రభుత్వమే కొనుగోళ్లు చేయిస్తోం దన్నారు. తద్వారా మార్కెట్లో పోటీ పెరిగి పంట దిగుబడులకు బహిరంగ మార్కెట్లో ధర పెరుగుతోందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా 42వేల మంది రైతులకు రూ.91.76 కోట్ల ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. డ్రిప్ పరికరా లపై రూ.40కోట్ల సబ్సిడీ, వ్యవసాయ అనుబంధ రంగాలకు మరో రూ.30 కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థ మెరుగు పరచడానికి ఇంకో రూ.85 కోట్లు ఖర్చు చేస్తున్నా మన్నారు. వ్యవసాయ రంగానికి ఇంత భారీ ఎత్తున నిధులు అందుతు న్నాయంటే..! చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండడమే కారణమ న్నారు. దశాబ్దా లుగా వేరుశనగ పంట ఒక్కటే సాగు చేయడం వల్ల భూసారం తగ్గి దిగుబడులపై ప్రభావం పడుతోందని ఎమ్మెల్యే సూచించారు. రైతులు వేరుశ నగకు ప్రత్యా మ్నాయంగా కంది, జొన్న, మొక్కజొన్న, ఉలవ, కొర్ర వంటి పంటలను సాగు చేయా లని సూచించారు. ఇప్పటికే రైతుల్లో అవగాహన పెరిగి ఈ దిశగా ప్రత్యామ్నాయ పంటలవైపు ఆసక్తి చూపుతున్నారన్నారు. గుమ్మగట్ట మండల ంలో కొందరు రైతులు కొత్తమీర సాగు వైపు మొగ్గు చూపుతున్నట్లు రైతులు చెబుతున్నారన్నారు. వారి పంట ఉత్పత్తులను బెంగ ళూరు, శివమొగ్గ ప్రాంత మార్కెట్ కు తరలించి అధిక ఆదాయం పొందుతుండడం శుభ పరిణామమన్నారు. ఇదే నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు శ్రద్ధ పెట్టే రైతులకు అవసరమైన విత్తనాలు, సాంకేతిక సలహాలు, మార్కెటింగ్ సదుపా యాలపై వ్యవసాయ శాఖ దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. రైతులు, అధికారులు, వ్యాపా రులు సమిష్టిగా పనిచేస్తే... రైతుకు న్యాయమైన ధర లభి స్తుందన్నారు. అప్పుడు వ్యవసాయం తప్పక లాభసాటిగా మారుతుందని ఎమ్మెల్యే కాలవ ఆశాభావం వ్యక్తపరిచారు. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని కూటమి ప్రభుత్వం గట్టిగా విశ్వసిస్తూ ఉందన్నారు. రైతు శ్రేయస్సు కోసం ఉన్న అన్ని అవకాశా లను ప్రభుత్వం వినియోగిస్తో ందన్నారు. రైతు ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి రైతులు చేదోడు వాదోడుగా ఉంటూ ఆశీర్వది ంచాలని ఎమ్మెల్యే కాలవ కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాలవ సన్నన్న, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ధానవేంద్ర, కెపి దొడ్డి నాగరాజు, మాజీ కన్వీనర్ కురుబ గిరిమల్లప్ప, గొనభావి రమేష్, సదాశివ, కిందింటి హరినాథ్,గంగా ధర్,కాలువ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాశ్రేయస్సు అభివృద్దే మా లక్ష్యం

## - గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం - వంకరాజుకాల్వ బిటి రోడ్డు ప్రారంభం, విత్తన వేరుశెనగ, కంది విత్తనాల పంపిణీ



.సిసి రోడ్డు ప్రారంభం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



విత్తన వేరుశెనగ, కంది విత్తనాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్మే గుమ్మనూరు జయరాం.



అంగన్‌వాడి సెంటర్లో చిన్నారులతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం.

పామిడి, జూన్ 16 ప్రభాతవార్త

ప్రజాశ్రేయస్సు అభివృద్దే మా లక్ష్యం అని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. పామిడి వజ్రకరూరు నుండి వంకరాజు కాల్వ వరకూ రూ.1.90.65 లక్షల నిధులతో నిర్మాణమైన బిటి రోడ్డును మంగళ వారం పెన్నప్పగుడి వద్ద ప్రారంభించిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం సబ్సీడీతో రైతులకు అందజేస్తున్న విత్తన వేరుశెనగ, కంది విత్తనాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మ నూరు జయరాం మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి సంక్షేమమే మాకు ముఖ్యం అన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని చెప్పా మంటే చేసి చూపిస్తామని అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూత నందించే క్రమంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తుండటమే అందకు నిదర్శనమని తెలిపారు. గత పదేళ్ళ నుండి గుంతలమయమైన రోడ్డులో రాకపోకలు సాగి స్తున్న వంకరాజుకాల్వ గ్రామస్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకని బిటి రోడ్డను నిర్మంచి వారి కళను సాకారం చేశామన్నారు. ఎస్సీ కాలనీలో ఆక్కడి ప్రజల విన్నపం మేరకు వారికి సిసి రోడ్డు డ్రైనేజీ కాలువ నిర్మించి త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. వంకారా జుకాల్వ-అప్పాజిపేట, నేమళ్ళపల్లి రోడ్ల నిర్మానాలను పూర్తి చేసి రాబోవు ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడుగుతామని తెలియజేశారు. అంగన్ వాడి కేంద్రాన్ని పరిశీలించిన ఆయన చిన్నారులతో ముచ్చటిస్తూ మీకు పోషకా హారాలు అందుతున్నాయా అంటూ అడిగి తెలుసుకుని వారి నగదులను అందజేశారు.

**రైతుల సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ ధ్యేయం :** రైతుల సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ ధ్యేయం అంటూ రైతు సేవా కేంద్రం వద్ద ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం రైతులకు విత్తన వేరుశెనగ, కంది విత్తనాలను పంపిణీ చేశారు. రైతుల బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని రైతుల సంక్షేమానికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు రూ.20 వేలను అందజేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యంతో ముందుకెళ్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూతనందించే క్రమంలో సంక్షే మ పథకాలను ప్రవేశపెడుతూ మార్గద ర్శకులుగా నిలుస్తున్నారని వెల్లడిం చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథ కాలు రైతు సేవా కేంద్రం ద్వార అందిస్తున్న వ్యవసాయ పరికరాల గురించి తెలియజేసిన గుత్తి ఏడిఏ వెంకటరాముడు, ఏఓ విజయ్‌కుమార్ వేరువెనగ, కంది పంటల సాగులో అనుసరించాల్సిన పద్ధతులు, ఈ-క్రాఫ్ బుకింగ్, ఇన్సూరెన్స్‌పై రైతులకు క్షుణ్ణంగా వివరి ంచారు. వ్యవ సాయ మెలుకువలను పాటిస్తూ ఖరీఫ్ సీజన్‌లో సాగు చేస్తున్న పంటల్లో అధిక దిగుబడులను సాధించాలని రైతులను కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మ నూరు ఈశ్వర్, పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, రూరల్ కన్వీనర్ సురేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు నాయక్, పామిడి క్లస్టర్ ఇన్‌చార్జ్ జింకల సంజీవకుమార్, ఎంపీడీఓ తేజోష్, డిప్యూటీ ఎంపీడీఓ అశ్వర్థ మనాయుడు, గుత్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మెన్ కొట్టం మాలిక్, నాయకులు సుబ్బారెడ్డి, రాజేష్‌నాయక్, వడ్డే ఆనంద్, రామగిరి సుధర్శన్, పాళ్యం బోయ శేఖర్, దాసరి లక్ష్మినారాయణ, జనసేనపార్టీ, బిజెపి అధ్యక్షులు ధనుంజయ, అంజినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆత్మగౌరవాన్ని కించ పరచడం ఏ మాత్రం సమర్థనీయం కాదు

## - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జూన్ 16 ప్రభాతవార్త

రాజకీయాల్లో విబేదాలు సహజం, ప్రభుత్వ విధానాలను విమర్శించే హక్కు ప్రతిపక్షానికి వుంది. అయితే విమర్శల పేరుతో మహిళల వ్యక్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కించ పరచడం ఏ మాత్రం సమర్థనీయం కాదని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. మంగళవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర హోం మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న మంత్రి వంగల పూడి అనితను పని తీరుపై మాట్లాడకుండా ఆమె వ్యక్తిగత రూపాన్ని లక్ష్యంగా చేసుకుని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేసిన వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరమని, మహిళా సమాజాన్ని అవమానించే విధంగా ఉన్నాయని విమర్శించారు. మహిళ గౌరవం గురించి గొప్పలు చెప్పుకునే వైసిపి నాయకత్వం తమ పార్టీ నేతలు చేసిన ఇలాంటి వ్యాఖ్యలను కండిస్తుందా లేక మౌనంగా సమర్థిస్తుందా అనే ప్రశ్నకు సమాధానం చెప్పాల న్నారు. హోం మంత్రి విధానా లపై ఏవైనా అభ్యం తరాలు ఉంటే ఆధారాలతో విమర్శి ంచాలి కానీ వ్యక్తిగతంగా మాట్లాడటం వైసిపి సంస్కృ తికి నిదర్శనం అన్నారు. మహిళల ఆత్మగౌ రవాన్ని అవమానించే భాషను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ సహించరని ఎమ్మె ల్యే బండారు శ్రావణిశ్రీ స్పష్టం చేశారు.

# మహిళలు తిరగబడితే ఎక్కడ ఉంటారో చూసుకోండి

## - వైసిపి నాయకులకు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక - పుట్టపర్తిలో జరిగిన రెండేళ్ల సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న సునీత - రెండేళ్లుగా రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి విప్లవం జరుగుతోంది



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



కార్యక్రమాన్ని ప్రారంబిస్తున్న మంత్రి, ఎమ్మెల్యేలు, ఎంపిలు



కార్యక్రమానికి హాజరైన ప్రజా ప్రతినిధులు

రాప్తాడు, జూన్ 16 ప్రభాతవార్త

మహిళల గురించి నీచంగా మాట్లాడుతున్న వైసీపీ నాయ కులపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఘాటుగా స్పందించారు. మహిళా మం త్రులు, ఎమ్మెల్యేల మీద వైసీపీ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని.. ఒక్కసారి మహిళలు తిరగబడితే ఎక్కడుంటారో చూసుకోవాలని హెచ్చరించారు. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనపై నిర్వహి ంచిన జిల్లా స్థాయి సమావేశంలో ఆమె పాల్గొన్నారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను తిలకించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలతో మమేకమవుతూ ఆమె ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రాష్ట్రంలో నరకాసుర పాలన ముగిసి రెండేళ్లవుతోందన్నారు. గత ఐదేళ్లలో ప్రజలు ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడ్డారని, రాష్ట్రం ఆర్థికంగా చితికిపోయిందని ఎమ్మెల్యే సునీత అన్నారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాకనే రాష్ట్రం గాడిలో పడిందని... పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతు న్నాయని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్నారన్నారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్త్రీ శక్తి పథకం వంటి వాటి గురించి ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు.

గత ప్రభుత్వంలో పార్టీలు చూసి సంక్షేమ పథకాలు అమలు చేశారని.. ఎంతోమంది అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో పార్టీలు చూడకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున సంక్షే మ, అభివృద్ధి విప్లవం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయని... మరి ముఖ్యంగా శ్రీ సత్యసాయి జిల్లాలో యుద్ధ విమానాలు తయారు చేసే పరిశ్రమ రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఉన్న పరిశ్రమలు వెనక్కు వెళ్లిపోయాయన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో రాప్తాడులో జాకీ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తే వైసిపి వచ్చిన తర్వాత కమీషన్ల కోసం ఆ కంపెనీ హైదరాబాద్ వెళ్లిపోయేలా చేశారన్నారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే మళ్లీ అదే స్థానంలోనే రేమాండ్స్ పరిశ్రమ తీసుకువచ్చామన్నారు. మరోవైపు రాష్ట్రంలో మహిళల గురించి వైసిపి మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హోం మంత్రి అనిత పై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యల మీద తీవ్రంగా స్పందించారు. మహిళల వ్యక్తిగత విషయాల మీద మాట్లాడే హక్కు ఎవరిచ్చారని నిలదీశారు. మంత్రి సవిత విషయంలో కూడా ఇలాంటి వ్యాఖ్యలు చేశారన్నారు. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కూడా మహిళల గురించి కించపరిచే విధంగా మాట్లాడుతున్నారన్నారు.. ఇలాంటి వారిపై మహిళలు తిరగబడితే ఏం జరుగుతుందో ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. తాము చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవాలనుకోవడం లేదని పోలీసులు వారిపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రెండేళ్లలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేక వైసిపి నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ నిరసన కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే వారికి బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు.